దీపావళి అందరి జీవితాల్లో కొంగొత్త వెలుగులు తేవాలి

కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్

విశాలాంధ్ర-విజయనగరం: కోటి దీపాల దీపావళి ప్రజలందరి జీవితాలలో కొంగొత్త వెలుగులు తేవాలని, అంతులేని ఆనందం, శ్రేయస్సు, ఆరోగ్యం, సంపదలతో వర్ధిల్లాలని అకాంక్షిస్తూ ప్రజలందరికీ కలెక్టర్ డా.బి.ఆర్.అంబేద్కర్ దీపావళి శుభాకాంక్షలు తెలియజేసారు. చీకటిని పారద్రోలి వెలుగులు నింపే పండుగగా, చెడుపై మంచి విజయానికి ప్రతీకగా మనం దీపావళి పండగను జరుపుకుంటామని, ఈ దీపావళి అందరికీ విజయాలను కలుగజేయాలని తెలిపారు. అందరి ఇంట్లో సిరులుపండాలని, ఆయురారోగ్యాలతో, అష్టఐశ్వర్యాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా కోరు కుంటూన్నానని తెలిపారు. ఈ పండగను ఆనందంగా, సురక్షితంగా జరుపుకోవాలని, టపాసులు కాల్చేటప్పుడు జాగ్రత్త పాటించాలని, దీపావళి అందరి జీవితాలలో సంతోషాల్ని మిగిల్చాలని కోరారు.

కాలుష్యరహిత దీపావళి జరుపుకోవాలి : కమిషనర్ నల్లనయ్య

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్: దీపావళి పర్వదినాన్ని కాలుష్యరహితంగా జరుపుకోవాలని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పి.నల్లనయ్య ఓ పత్రిక ప్రకటన ద్వారా ప్రజలకు సూచించారు. అందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలిపారు. అయితే ఈసారి దీపావళి పర్వదినాన్ని కాలుష్య రహితంగా నిర్వహించుకోవాలని చెప్పారు. టపాసులు, ఇతర బాణాసంచా వల్ల వాయు కాలుష్యం, పర్యావరణం కాలుష్యం జరుగుతుందని అన్నారు. అలాగే వాటి నుంచి వచ్చే పొగ వల్ల ప్రజారోగ్యం దెబ్బతింటుందని గుర్తు చేశారు. కావున ప్రతి ఒక్కరూ కాలుష్య రహితంగా దీపాలను వెలిగించి ఆనందోత్సాహాల నడుమ దీపావళిని జరుపుకోవాలని కోరారు. స్వచ్ఛ దీవాళి.. శుద్ధ దీవాళి గా సరదాగా దీపావళి జరుపుకోవాలని తెలిపారు.

దీపావళి శుభాకాంక్షలు తెలియజేసిన నగర మేయర్ విజయలక్ష్మి

విశాలాంధ్ర-విజయనగరం అర్బన్: దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని ప్రజలకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు దీపావళి శుభాకాంక్షలను నగర మేయర్ వెంపడాపు విజయలక్ష్మి పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. ప్రతి ఒక్కరి జీవితాలలో ఎల్లవేళలా వెలుగులు నిండుతూ ఉండాలని ఆకాంక్షను వ్యక్తం చేశారు. అందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని పత్రికా ప్రకటన ద్వారా కోరారు.

కూటమిలో రేగిన చిచ్చు...

- నెల్లిమర్ల నియోజకవర్గంలో జనసేన, టీడీపీ మధ్యరేగిన వివాదం
- ఎమ్మెల్యే లోకం మాధవి, మార్క్‌ఫెడ్ చైర్మన్ బంగార్రాజుల మధ్య మాటల యుద్ధం

విశాలాంధ్ర-విజయనగరం: నెలిమర్ల నియోజకవర్గంలో కూటమినేతల మధ్య విభేదాలు ప్రారంభమయ్యాయి. గతకొంతకాలంగా చాపకింద నీరులా ఉన్న వీరి విభేదాలు బుధవారం ఒక్కసారిగా రచ్చకెక్కాయి. అందుకు నెల్లిమర్ల నగరపంచాయతీ కౌన్సిల్ సమావేశం వేదికగా మారింది. ఈసమావేశంలో హాజరైన ఎమ్మెల్యే లోకం మాధవి, మార్క్‌ఫెడ్ చైర్మన్ బంగార్రాజుల మధ్య తీవ్ర స్థాయిలో వాగ్వాదం జరిగింది. ఒకరినొకరు దూషించుకునే పరిస్థితి ఏర్పడింది. సమావేశంలో ఉన్న సభ్యులంతా వీరి వివాదాన్ని ఆసక్తిగా తిలకించారు. బైటపడ్డ విభేదాలు.. గతకొంతకాలంగా నెల్లిమర్ల నియోజకవర్గంలో ఆదిపత్యపోరు సాగుతోంది. ఎమ్మెల్యే లోకంమాధవి ఇప్పటికే ప్రతీ గ్రామాన తన అనుచర వర్గాన్ని ఏర్పాటు చేసుకోవడం జరుగుతోంది. ప్రధానంగా వైసీపీ నేతలను జనసేన పార్టీలో చేర్చుకోవడంతో టీడీపీ జనసేనల మధ్య విభేదాలు తారాస్థాయి చేరుకున్నారు. ఈసమయంలోనే పంచాయతీలలో ఇటీవల నిర్వహించిన పల్లెపండగతో ఈవిభేదాలు కూటమిని రెండుగా విభజించడం జరిగింది. ఇక వర్కుల విషయంలో స్థానిక టీడీపీ నేతలను కావాలనే విస్మరించి ఇటీవల పార్టీలో చేరిన వారికి ప్రాదాన్యత ఇస్తున్నారని ఆయా గ్రామాల టీడీపీ నేతలు ఆరోపిస్తునే ఉన్నారు.

ఉపాధి పనులపై చర్చపైనే వాగ్వాదం..

నెల్లిమర్ల నగర పంచాయతీ కౌన్సిల్ సమావేశంలో ఉపాధి హామీ పనుల అమలుపైనే చర్చ జరగడంతోపాటు అటు లోకం మాధవి, ఇటు బంగార్రాజులు తీవ్ర స్థాయిలో వాగ్వాదానికి దిగారు. చివరకు కూర్చునే సీటుపైనా చర్చ జరిగింది. ఒక్కసారిగా జనసేన, టీడీపీ వర్గాల మధ్య వివాదం రేగడం తోపాటు నియోజకవర్గంలో చర్చానీయాంశంగా మారింది. ఎక్కడ చూసినా అన్ని మండలాలలో ఇదే చర్చ కొనసాగుతోంది. దీనిని అధిష్టాన పెద్దలు ఏవిదంగా పరిగణిస్తారో చూడాలి..

విద్యార్థినుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన కొండ వెలగాడ స్కూలు అసిస్టెంట్ సస్పెన్షన్

విశాలాంధ్ర-విజయనగరం: నెల్లిమర్ల మండలం కొండ వెలగాడ జెడ్పీ హై స్కూల్ లో 6, 7 తరగతుల విద్యార్థినుల పట్ల నెల్లిమర్ల మండలం కొండ వెలగాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల స్కూల్ అసిస్టెంట్ ఏం.వెంకట రావు దొర అసభ్యంగా ప్రవర్తించినట్లు డిప్యూటీ విద్యాశాఖాధికారి విచారణలో నిర్ధా రణ అయ్యిందని, ఆయన విచారణ నివేదిక ఆధారంగా స్కూల్ అసిస్టెంట్ వెంకటరావు దొరను సస్పెండ్ చేస్తూ జిల్లా విద్యా శాఖాధికారి యు. మాణిక్యం నాయుడు ఉత్తర్వులు జారీ చేశారని కలెక్టర్ డాక్టర్ బిఆర్అంబేద్కర్ వెల్లడించారు. పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థినుల పట్ల భౌతికంగా హింసించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నుంచి అందిన ఫిర్యాదు మేరకు డిప్యూటీ డి.ఇ.ఓ ఆధ్వర్యంలో విచారణకు డి.ఇ.ఓ ఆదేశించారని విచారణ సందర్భంగా విద్యార్థినుల పట్ల స్కూల్ అసిస్టెంట్ వెంకటరావు దొర ప్రవర్తన అసభ్యకరముగా వుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారులు తమ నివేదికలో పేర్కొన్నట్టు వెల్లడించారు. వీటన్నింటి ఆధారంగా స్కూల్ అసిస్టెంట్ వెంకటరావు దొర ను సస్పెండ్ చేస్తూ ఆదేశాలు ఇచ్చారని పేర్కొన్నారు.

15వ ఆర్థిక సంఘం నిధులతో అభివృద్ధి పనులను 2025 ఫిబ్రవరి లోగా పూర్తి చేయాలి

మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి

విశాలాంధ్ర-బొబ్బిలి: పుర పాలక సంఘ కార్యాలయంలో కమిషనర్ లాలం రామలక్ష్మి అధ్యక్షతన డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మున్సిపల్ అసిస్టెంట్ ఇంజనీర్లు అన్ని సచివాలయాల వార్డు ఎమినిటీ సెక్రటరీలతో వార్డులలో జరుగుతున్న అభివృద్ధి పనులపై సమీక్ష సమావేశం నిర్వహించారు. 15వ ఆర్థిక సంఘం నిధులు మరియు పురపాలక సంఘ సాధారణ నిధులతో చేపట్టబడుచున్న పనులపై యాక్షన్ ప్లాన్ జారీ చేసియున్నారు. ఇప్పటి వరకు టెండర్లు పిలిచి అగ్రిమెంట్ అయిన పనులను వెంటనే చేపట్టి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. 15వ ఆర్థిక సంఘం నిధులు క్రింద మంజూరు కాబడిన మొత్తాలను ఫిబ్రవరి 2025 లోగా పూర్తి స్థాయిలో వినియోగించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.త్రాగునీటి సరఫరా మరియు వీధి దీపముల నిర్వహణపై చర్చించి ప్రతిరోజు వార్డులలో క్లోరినేషన్ టెస్టులు నిర్వహించాలని, వీధి దీపముల పై అవగాహన కలిగి ఉండాలని మరమ్మతులు కలిగిన వీధి దీపములను వెంటనే రిపేర్లు చేయించాలని ఆదేశించారు. పబ్లిక్ నుండి వస్తున్న గ్రీవెన్సులను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఏ ఈ గుప్తా , రెవిన్ ఇన్స్పెక్టర్ నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా తెలుగు జర్నలిస్ట్స్ ఫోరం (టీజేఎఫ్) దీపావళి సంబరాలు

జర్నలిస్టులకు అన్ని విధాలా అండగా ఉంటాం : కలెక్టర్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : జిల్లాలో పనిచేస్తోన్న వర్కింగ్ జర్నలిస్టులకు అండగా ఉండి, వారి సంక్షేమానికి సహకారం అందిస్తామని జిల్లా కలెక్టర్ డా. బి.ఆర్ అంబెడ్కర్ అన్నారు. తెలుగు జర్నలిస్ట్స్ ఫోరం ఆధ్వర్యంలో బుధవారం ఎస్.వి.ఎన్ లేక్ ప్యాలెస్ హోటల్ లో దీపావళి సంబరాలు వైభవంగా నిర్వహించారు. టీజెఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎం.ఎం.ఎల్ నాయుడు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి కలెక్టర్ అంబెడ్కర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ....జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలను ప్రభుత్వ నిబంధనల మేరకు అందజేసేందుకు కృషి చేస్తామన్నారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం తెలుగు జర్నలిస్టుల ఫోరం ఇటువంటి కార్యక్రమాలు చేయడం శుభపరిణామం అని, ఇటువంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించడానికి మా వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని అన్నారు. జిల్లా సమాచార, పౌర సంబంధాల శాఖ అధికారి డి.రమేష్ మాట్లాడుతూ... జర్నలిస్టుల సంక్షేమం కోసం టీజేఎఫ్ ముందుకు రావడం అభినంద నీయమన్నారు. టీజేఎఫ్ మరిన్ని కార్యక్రామలు చేపట్టాలని ఆకాంక్షించారు. ఫోరం అధ్యక్షులు ఎం.ఎం.ఎల్.నాయుడు మాట్లాడుతూ టీజేఎఫ్ ఆధ్వర్యంలో గడచిన ఐదేళ్లుగా రాష్ట్ర వ్యాప్తంగా జర్నలిస్టుల సంక్షేమం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టిందన్నారు. టీజేఎఫ్ ఆధ్వర్యంలో తొలిసారి జిల్లాలో నిర్వహించిన దీపావళి సంబరాల కార్యక్రమం ద్వారా జర్నలిస్టులకు దీపావళి కానుకలు అందజేయడం ఆనందకరంగా ఉందన్నారు. ముమ్ముందు అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టనున్నామని అందుకు జర్నలిస్టుల సహకారం ఎంతో అవసరమని చెప్పారు. కాగా, కార్యక్రమంలో భాగంగా జిల్లా కేంద్రంలో పనిచేస్తోన్న సుమారు వంద మంది జర్నలిస్టులకు దీపావళి కానుకలను కలెక్టర్, డిపిఆర్వో చే అందజేశారు. కార్యక్రమంలో ఫోరం ప్రధాన కార్యదర్శి జి.గోపాల్ పాల్గొన్నారు.

బాణసంచా వ్యాపారాలు ఘరానా మోసం?

కొత్త వ్యక్తుల లైసెన్సులు పేర్లతో జీఎస్టి ఎగనామం

విశాలాంధ్ర -మెరకముడిదాం/ చీపురుపల్లి : మండలంలో దీపావళి బాణసంచా విక్రయించే వ్యాపారులు ఘరానా మోసం చేస్తున్నారు. అధికారులకు కొద్దిపాటి బిల్లులు చూపించి జీఎస్టి కు సరిపెడుతున్నారు. పూర్తిస్థాయిలో బిల్లులు లేకుండా కొనుగోలు చేసి అధిక ధరలకు విక్రయిస్తున్నారు. నిబంధనల ప్రకారం వాణిజ్య పన్నుల శాఖకు కట్టవలసిన జీఎస్టీ చెల్లించకుండా ఎగనామం పెట్టినవి చాలాఉన్నవి. లక్షలాది రూపాయలు వ్యాపారం చేసుకున్న ఇప్పటివరకు క్రయావిక్రయాలో లెక్కలు లేవు. వాణిజ్య పన్నుల శాఖకు నిబంధనల ప్రకారం వారు అమ్మిన మొత్తంలో 18 శాతం జీఎస్టీ కట్టవలసి ఉంది. ఏడాది గడిచినప్పటికీ ఆ పన్నులు చెల్లించరో? లేదో? తెలియని పరిస్థితి.పాత వ్యక్తులు మారిపోయి, కొత్త వ్యక్తుల పేర్లు మీద లైసెన్సులు తీసికోవడం వల్ల జీఎస్టీ ఎగరామం పెట్టడానికి ఎక్కువ అవకాశం ఉంటుంది. అలాగే ఒకరి పేరు మీద తీసుకొని ఇంకొకరు చలామణి అవుతున్నారు. ఇప్పటికైనా సంభంధిత అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

ఈవిఎం గోదాములను తనిఖీ చేసిన కలెక్టర్



విశాలాంధ్ర-నెల్లిమర్ల /విజయనగరం : స్థానిక ఈవిఎం గోదాములను జిల్లా కలెక్టర్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ బుధవారం తనిఖీ చేశారు. గోదాములకు వేసిన సీళ్లను పరిశీలించారు. అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఈ తనిఖీల్లో డిఆర్ఓ ఎస్.శ్రీనివాస మూర్తి, ఆర్‌డిఓ డి.కీర్తి, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటిండెంట్ భాస్కర్రావు, నెల్లిమర్ల తాశిల్దార్ సుదర్శన్, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

బీటీ రోడ్డు నిర్మించాలంటూ ఎమ్మెల్యేకి వినతి

విశాలాంధ్ర -శృంగవరపుకోట రూరల్: మండలంలోని బొడారా-విజయనగరం జాతీయ రహదారి నుండి నుండి సాయి బాబా ట్రస్ట్ వారి క్యాన్సర్ హాస్పిటల్ మీదుగా దెప్పూరు. కొత్త అడ్డతీగ వైపుగా తారు రోడ్డు నిర్మాణం చెయ్యమని ఆయా గ్రామాల ప్రజలు బుధవారం ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారికి వినత పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. విజయనగరం-బొడారా తారు రోడ్డు నుండి చీడిపాలెం గ్రామంలోనికి గత 60 నుండి 70 సంవత్సరాలుగా రోడ్డు మార్గం ఉంది. ఈ మార్గం సమీపంలోనే సాయి బాబా ట్రస్ట్ వారు ఉచితంగా క్యాన్సర్ చికిత్స నిమిత్తం కోట్ల రూపాయలతో హాస్పిటల్ నిర్మాణం చేస్తూ ఉన్నారు. ఈ క్యాన్సర్ హాస్పిటల్ వెనుక భాగంలో దెప్పూరు, కొత్త అడ్డతీగ, కరకవానిజోరు, రాయవానిపాలెం, భక్తాపురం వంటి గిరిజన గ్రామాలు ఉన్నాయని బొడారా విజయనగరం తారు రోడ్డు వద్ద నుండి సాయి బాబా ట్రస్ట్ వారికి క్యాన్సర్ హాస్పిటల్ మీదుగా దెప్పూరు, కొత్త అడ్డతీగ, రాయవానిపాలెం, కరకవానిజోరు మీదుగా తారు రోడ్డు వెయ్యాలని విజ్ఞప్తి చేశామన్నారు.

ప్రైవేట్ రంగాల్లో రిజర్వేషన్లు అమలు చేయాలి

డిహెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు జె వి ప్రభాకర్

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : ప్రైవేట్ రంగాల్లో కూడా దళితులకు రిజర్వేషన్లు అమలుచేయాలని దళిత హక్కుల పోరాట సమితి డిహెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు జేవి ప్రభాకర్ డిమాండ్ చేశారు.బుధవారం స్థానిక అమర్ భవన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రస్తుతం పూర్తిగా ప్రభుత్వరంగాన్ని అమ్మడం వల్ల దళితులంతా అన్యాయానికి గురవుతున్నారు అన్నారు. ప్రస్తుతం ప్రభుత్వ శాఖల్లో అనేక ఖాళీలు ఉన్నాయని ఖాళీలు ఉన్నచోట ఉద్యోగాలు కల్పిస్తే కొంతమేర న్యాయం చేకూరుతుందన్నారు. ప్రస్తుత ప్రభుత్వాలు ప్రభుత్వ రంగాలను అమ్మేందుకు చూపిస్తున్న ఆసక్తి దళితులను ఆదుకునేందుకు చూపటం లేదన్నారు. దళిత యువత భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని అన్ని ప్రైవేటు రంగాల్లో కూడా దళితులకు రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. అదే విధంగా దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర మహాసభలను జిల్లాలో నిర్వహిస్తామన్నారు. కానున్న కాలంలో అన్ని జిల్లాల మహాసభలతోపాటు జాతీయ మహాసభలను నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి రేగటి సంతోష్, గౌరవ అధ్యక్షులు డాక్టర్ అంబేద్కర్ అశోక్, జిల్లా ఉపాధ్యక్షులు రమణ, అలమండ ఆనందరావు, అయినాడ కృష్ణ ,పొడుగు రామకృష్ణ,రాయి రమణ తదితరులు పాల్గొన్నారు.

అప్రోచ్ రోడ్ నిర్మాణ పనులను అడ్డుకున్న రైతులు

విశాలాంధ్ర-భోగాపురం: విమానాశ్రయం అప్రోచ్ రోడ్ నిర్మాణపనులను బుధ వారం రైతులు అడ్డుకున్నారు. మాకు పరిహారం ఇవ్వకుండా కోర్టులో జమ చేసి భూములపైకి ఎలా వస్తారంటూ నిర్మాణ సంస్థ సిబ్బందిని ప్రశ్నించారు. ఇది తెలిసి వెళ్లిన రెవెన్యూ అధికారులకు కూడా పరిహారం ఇవ్వకుండా భూమిపై వస్తే సహించలేదని తేల్చి చెప్పారు. గూడెపువలస, కంచరు రెవెన్యూ పరిధిలో వెళ్లిన నిర్మాణ సంస్థ సిబ్బందిని, రెవిన్యూ అధికారులను రైతులు అడ్డుకున్నారు. పరిహారం మా ఖాతాలో వేసేకే పనులు ప్రారంభించుకోవాలన్నారు. కోర్టులో స్టే ఉన్నప్పటికీ పనులు ఎలా ప్రారంభిస్తారు అని ప్రశ్నించారు. పరిహారం ట్రిబ్యునల్ కోర్టులో ఉన్నందున అది వచ్చేస్తుందని తహసీల్దార్ సురేష్ చెప్పినప్పటికీ రైతులు వినలేదు. పరిహారం వేసిన తర్వాతే పనులు ప్రారంభించుకోవాలని తేల్చి చెప్పారు. దీంతో నిర్మాణ సంస్థతో పాటు అధికారులు వెనుతిరిగారు.

దాసులుపాలెంలో పొలం పిలుస్తోంది : ఏఓ

విశాలాంధ్ర -లక్కవరపుకోట: మండలంలోని దాసులుపాలెం, కెత్తన్నపేట గ్రామాలలో బుధ వారం రైతులతో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించడం జరిగిందని మండల వ్యవసాయ అధికారి ఆర్ స్వాతి కుమారి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరి కంకి నల్లి లక్షణాలు ఇవి కంటికి కనబడని చిన్న పురుగులు ఇవి ఆశించిన ఆకులపై పసుపు వల్లపు చారలు ఏర్పడి క్రమేపి ఆకు తొడిమల లోపల, ఆకు ఈ నెలలో వృద్ధి చెందుతాయి అని ఆకు అడుగుభాగాన ఈ నెల పై ఆకు తోడి మో ల పై నల్లటి మచ్చలు ఏర్పడతాయి. గింజలుగా అవుతాయి. చెట్టు ఏర్పడి పాలు పోసుకోక పాలు గింజలుగా అవుతాయి చెట్టు పరిస్థితుల్లో పురుగు ఉధృతి ఎక్కువగా ఉంటుందని తెలిపారు. దీనికి నివారణ చర్యలు పురుగు నష్ట లక్షణాలు గుర్తించిన వెంటనే 15 రోజుల వ్యాధిలో రెండుసార్లు పిచికారి చేయాలి ప్రొఫే నో పాస్ రెండు మిల్లీలీటర్లు, డైకో ఫాల్ ఐదు మిల్లు లీటర్లు నీటిలో కలిపి పిచికారి చేయాలని తెలిపారు. సుడిగామా లక్షణాలు గోధుమ వర్ణపు తెల్ల మచ్చ దోమలు అని అంటారు దుబ్బులు అడుగున నీటిమట్టం పై ఉండి దుబ్బుల నుండి రసాన్ని పిలుస్తాయని దీనివలన పైరుశుడులు సుడులుగా ఎండిపోతుందని తెలిపారు. దీనికి నివారణ పొలాన్ని అడపాదడపా ఆరబెట్టాలి ప్రతి రెండు మీటర్ల కి 20 సెంటీమీటర్లు బాటలు ఎసిఫేట్ 755పి ఒకటి పాయింట్ ఐదు గ్రాములు లీటరు, బు ప్రో పేజీ 255 సి 1 6 మిల్లీలీటర్లు, పై మెట్రో జిన్జి యాబేడబ్ల్యు జి, డైవోట్యురాన్, ఏమి డాక్ లో ఫీడ్ లీటరు నీటికి కలిపి వాడాలి అని తెలిపారు. మామిడి తెగులు లక్షణాలు కోత దశలో వస్తుంది అండాశము శిలీంద్రం వల్ల ఆకుపచ్చ రంగు ముద్దగా అభివృద్ధి చెంది, పసుపు రంగులో మారి చివరకు నల్లబడిపోతుంది అని తెలిపారు పాతదశలో గాలిలో ఎక్కువగా థ్యామశాస్త్రం ఉన్న మంచు లేదా మబ్బులో జల్లులు ఉన్నప్పుడు ఎక్కువగా వ్యాప్తి చెందుతుంది అని తెలిపారు దీనికి నివారణ చర్యలు కార్బన్ జిమ్ ఒక గ్రామం లేదా ప్రొఫి కానా జోల్ ఒక ఎమ్మెల్యే గ్రేటర్ నీటికి కలిపి వెన్నులపైకి వచ్చు దశలు ఒకసారి వారం రోజులు తర్వాత రెండవసారి పిచికారి చేయాలని తెలిపారు. అన్ని గ్రామాలలో ఏడ పీడలు వరి పొలాల్లో ఉండటం వలన వాటి లక్షణాలు మరియు నివారణ చర్యలు తెలపడం జరిగిందని తెలిపారు.

వైభవంగా ముగిసినశ్రీ పైడితల్లి అమ్మవారి జాతర మహోత్సవాలు

విశాలాంధ్ర విజయనగరం టౌన్: పట్టణంలో నెలరోజులుగా జరుగుతున్న శ్రీ పైడితల్లి అమ్మవారి జాతర మహోత్సవాలు బుధవారం ఉదయం స్థానిక రైల్వేస్టేషన్ వద్ద గల వనంగుడిలో దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించిన చండీ హోమం, పూర్ణాహుతి తో అత్యంత వైభవంగా ముగిశాయి. మంగళవారం రాత్రి చదురు గుడి వద్ద జరిగిన ఉయ్యాల కంబాల ఉత్సవం, శ్రీ పైడితల్లి అమ్మవారి ఉత్సవ మూర్తిని మంగళ వాయిద్యాలతో దీక్షాదారులతో వనంగుడి కి చేర్చారు.వనంగుడిలో ఆలయ వేదపండితులు తాతా రాజేష్ శర్మ,వి.నరసింహమూర్తిశర్మలు ముందుగా హోమం కార్యక్రమాల్లో పాల్గొన్న స్థానిక హోటల్ యజమాని బాలాజీ, దేవస్థానం ఇఓ డివివి ప్రసాదరావు లతో పాటు ఆలయ ప్రధాన పూజారి బంటుపల్లి వెంకటరావు తదితరులతో గణపతిపూజ, పుణ్యాహవచనం, శ్రీ పైడితల్లి అమ్మవారి కి స్నపనం, అభిషేకం నిర్వహించారు. చండీహోమం కార్యక్రమాల్లో భాగంగా 12అధ్యాయాలను వేదమంత్రాలు నడుమ హోమం ,పూర్ణాహుతి నిర్వహించారు. వందలాది మంది కళాకారులు ఈఉత్సవాలు ప్రోత్సాహం కల్పించాయి.ఉత్సవాలు జయ ప్రదంగా జరగడానికి కారణమైన అనువంశిక ధర్మకర్త పూసపాటి వంశీయులకు, అధికారులు, అనధికార ప్రముఖులు, దేవస్థానం సిబ్బంది కి , ప్రజలకు ఇఓ డివివి ప్రసాదరావు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ ధర్నా

విశాలాంధ్ర-గజపతినగరం: రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు గజపతినగరం మండలంలోని ఉన్న విద్యారంగ సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నాలుగు రోడ్ల జంక్షన్ నుండి తాసిల్దార్ ఆఫీస్ వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం తాసిల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. గజపతినగరంలో ఉన్న ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సొంత బిల్డింగ్ లేదని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో త్రాగునీటి సమస్య వాష్రూమ్స్ సమస్యలు ఎక్కువగా ఉన్నాయని మధ్యాహ్నం భోజన పథకం అమలుచేయాలని. సంక్షేమ హాస్టల్ల లో మెస్ ఛార్జీలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఆర్ శిరీష మాట్లాడుతూ ప్రభుత్వాలు మారిన విద్యార్థులు సమస్యలు పరిష్కారం కావడం లేదని విమర్శించారు అదేవిధంగా జిల్లావ్యాప్తంగా ఉన్న సమస్యలపై వచ్చేనెల 6 న జరగబోయే చలో కలెక్టరేట్ ని జిల్లాలో ఉన్న విద్యార్థులు అందరూ పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు ఎస్ సోమేశ్ మరియు మండల నాయకులు జయ . స్వాతి. లక్ష్మి. వినోద్ పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యం

జడ్పీ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు

విశాలాంధ్ర-చీపురుపల్లి: ప్రజా సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా జిల్లా పరిషత్ నిధులతో జిల్లా వ్యాప్తంగా సంక్షేమ అభివృద్ధి పనులను చేపడుతున్నామని విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను) అన్నారు. బుధవారం నాడు చీపురుపల్లి మండల కేంద్రంలో పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు శంకుస్థాపనలు జరిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పించడంలో జిల్లా పరిషత్ నిధులను మంజూరు చేస్తున్న ప్రజల అవసరాలను తీరుస్తున్నామన్నారు. చీపురుపల్లి పట్టణ పరిధిలోని కొత్త గౌడ్ వీధిలో సుమారు 5 లక్షల రూపాయల జిల్లా పరిషత్ నిధులతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు ఈ సందర్భంగా ఆయన శంకుస్థాపన చేశారు. అదేవిధంగా పట్టణ పరిధిలోని కుమ్మర వీధిలో 10 లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్డుతో పాటు సీసీ కాలువల నిర్మాణం పనులను ఆయన ప్రారంభించారు. మండల పరిషత్ కార్యాలయ ప్రారంభం ముందు సుమారు రూ.10 లక్షల వ్యయంతో నిర్మాణం జరిపిన సిమెంట్ ప్లాట్ఫారం పనులను జిల్లా పరిషత్ చైర్మన్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు ఇప్పిలి వెంకట నరసమ్మ, జడ్పిటిసి వలి రెడ్డి శిరీష, చీపురుపల్లి మేజర్ పంచాయతీ సర్పంచ్ మంగళగిరి సుధారాణి, వైఎస్ఆర్సిపి నాయకులు ఇప్పిలి అనంతం, వైయస్సార్ పార్టీ జిల్లా కార్యదర్శి వల్లి రెడ్డి శ్రీనివాసరావు, మాజీ జెడ్పిటిసి మీసాల వరహాల నాయుడు, వైఎస్ఆర్ పార్టీ యువజన ఉప అధ్యక్షుడు బెల్లాన వంశీ, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన శంకర్ రెడ్డి

విశాలాంధ్ర-విజయనగరం ఫోర్ట్ : మాస శివరాత్రి సందర్భంగా శ్రీ సుబ్రాహ్మణ్య స్వామి దేవస్థానం గుడ్స్ షెడ్ నందు అన్నదాన కార్యక్రమం జరిపించినట్టు ఆలయ చెర్మన్ రియ్యి శంకర్ రెడ్డి అన్నారు..ఈ కార్యక్ర మంలో సుమారు 1000కి పైగా భక్తులువచ్చి. అన్నప్రసదాలు స్వీకరించారు ప్రతి నెలల్లో వచ్చే మాస శివరాత్రి రోజున భోజనాలు ఏర్పాటుచేయడం ఆనాయితీగా వస్తుందని చెర్మన్ శంకర్ రెడ్డి అన్నారు. అలాగే ప్రతి బహుళ. త్రయోదశి రోజున భనవా పూజ జరుగుతుందని వివిధ రకాల అభిషేకాలతో ప్రతి నెలలో వచ్చే బహుళ త్రయోదశి, చతుర్దశికి ఇలా కార్యక్రమాలు జరుగుతాయని శంకర్ రెడ్డి అన్నారు. అలాగే నవంబర్ 2 నుండి కార్తీకమాసం మొదలు అవుతుందని సోమవారాలు అభిషేకలతో పాటు నెలరోజులు విశేష పూజలు పౌర్ణమికి జ్వాలా తోరణం వంటివి ఉన్నాయని అన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు రమణమ్మ, మారమ్మ, ప్రకాష్,శెట్టి,శోభారాణి, భీమ,రు జుతా రెడ్డి,సోమశేఖర్ శర్మ పాల్గొన్నారు.

నా బిడ్డను బ్రతికించండి బాబు...

కన్నతల్లి కన్నీటిపర్యంతం

ఖరీదైన కృత్రిమ ప్రాణావాయువు... ఈ పేదవాడికి జీవనాయువు

- దాతలారా సయం చేసి ప్రాణం పోయండి
- పెన్షన్ ఇచ్చి ఆదుకోవాలని ప్రభుత్వ పెద్దలకు విజ్ఞప్తి

విశాలాంధ్ర-రాజాం/విజయనగరం: జబ్బుకు ఉన్నవాడు, లేనివాడు అనే తారతమ్యాలు లేవు. దానికి అందరూ సమానమే. అయితే ఉన్నవాడు ఎలాగైనా నయం చేసుకోగలడు. ఇక లేనివాడి పరిస్థితే వర్ణణాతీతం... ఈ కోవకు చెందిన వ్యక్తే విజయనగరం జిల్లా రాజాం మున్సిపాల్టీ పరిధిలో ఉన్నారు. దాతల సహాయానికై అర్థిస్తున్నాడు. వివరాలల్లోకి వెళ్ళితే... రాజాం మున్సిపాలిటీ పరిధిలోని సారధి గ్రామానికి చెందిన వంజరాపు కమలమ్మ, రాముమూర్తి దంపతుల మూడవ సంతానం వంజరాపు రవికుమార్‌కు 36 సంవత్సరాల నుండి ఊపిరి తిత్తుల సమస్యతో పాటు, కుడివైపు ఉన్న గుండే పూర్తిగా పనిచేయకపోవడంతో వైద్యులు బ్రతికి ఉన్నంతవరకు మందులు, ఆక్సిజన్ వాడుకోవాలని చెప్పారు. నేటికీ 36 సంవత్సరాల నుండి కొడుకు ప్రాణాలు కాపాడటం కోసం కన్న తల్లిదండ్రుల కష్టపడి కూలీ పనులుచేసి నెలకు రూ.15 వేలు మందులు కొని కొడుకు ప్రాణాలు కాపాడు కుంటున్నామని తల్లి కమలమ్మ విశాలాంధ్రతో తమ గోడు వెళ్ళగక్కింది. కూలీ పనులు లేని రోజుల్లో మందులు కొనడానికి అప్పులు చేయాల్సివస్తోందని వాపోయింది. రవి కుమార్ కృత్రిమ ఆక్సిజన్‌తోనే జీవచ్ఛవంలా బతుకుతున్నాడు. కరంటు ద్వారా ఈ ఆక్సిజన్ అందించడానికి రెండు ఆక్సిజన్ యంత్ర పరికరాలు అప్పు చేసి కొన్నామని, కరంటు ఆగిపోయినప్పుడు, కరంటు కోతలు సమయంలో ఆక్సిజన్ అందక చాలాసార్లు ప్రాణాపాయ పరిస్థితిలు ఎదుర్కొన్నాడని , దీంతో అప్పు చేసి చిన్న జనరేటర్ కొని కృత్రిమ ప్రాణవాయువు(ఆక్సిజన్) అందించి కొడుకు ప్రాణం కాపాడుకుంటున్నామని తల్లి తెలిపింది. కొడుకు ప్రాణాలు నిలపడం కోసం చాలా అప్పులు చేశామని.ఆర్థిక స్తోమత లేక, అప్పులు తీర్చలేక, కొడుక్కి మందులు కొనలేక అనేక ఇబ్బందులు పడు తున్నామని పేర్కొంది. కొందరు మనసున్న మారాజులు సహాయం తో ఆ ఆక్సిజన్ ఏర్పాటు చేసుకున్నామని, అవి కొన్ని నెలలు వరకే వస్తుందని, ఆ తర్వాత పరిస్థితి ఊహించుకోవడానికే భయంగా ఉందని వాపోయింది. నా కొడుక్కికి ప్రభుత్వ పెన్షన్ మంజూరుచేసి ఆదుకోవాలని, దీని కోసం అనేకసార్లు అధికారులకు వినతులు ఇచ్చినా మా అబ్బాయికి పెన్షన్ రాలేదని వాపోయారు. ప్రభుత్వం పెన్షన్ మంజూరు చేస్తే ప్రతి నెలా కొంత ఆర్థిక భారం తగ్గు తుందని కమలమ్మ తెలిపింది. ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ఈ ముగ్గురు లో ఎవ్వరైనా మా అబ్బాయికి పెన్షన్ మంజూరు చెసి పుణ్యం కట్టుకోవాలని రవికుమార్, కమలమ్మ, కుటుంబ సభ్యులు దీనంగా వేడుకుంటున్నారు.

వాలీబాల్ లో మెరిసిన దుర్గా ప్రసాద్

విశాలాంధ్ర-భోగాపురం: స్థానిక శ్రీ కొమ్మూరు అప్పడుదొర జూనియర్ కళాశాలలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న బంగారు దుర్గా ప్రసాద్ రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్ ఫెడరేషన్ అండర్ -19 వాలీబాల్ పోటీకి ఎంపికయ్యాడు. ఈనెల 22న విజయనగరం రాజీవ్ స్టేడియం లో జరిగిన స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్-19 వాలీబాల్ పోటీలు జరిగాయి. ఈ పోటీలలో ప్రతిభ కనపర్చి రాష్ట్రస్థాయి జట్టు కు దుర్గా ప్రసాద్ ఎంపిక పట్ల కళాశాల ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

కళాశాలలో రాష్ట్రీయ ఏక్తాదివస్ కార్యక్రమం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : మహారాజ ప్రభుత్వ సంస్కృత కళాశాలలో బుధవారం సర్దార్ వల్లభాయ్ పటేల్ జన్మదిన వేడుకలు సందర్భంగా రాష్ట్రీయ ఏక్తాదివస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.జనార్ధన నాయుడు అధ్యక్షుడిగా వ్యవహరించారు. ముందుగా సర్దార్ వల్లభాయ్ పటేల్ చిత్ర పటానికి అధ్యాపకులు, విద్యార్థులతో కలిసి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం అధ్యక్షుడు జనార్ధన్ నాయుడు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమంలో, స్వాతంత్ర్యానంతరం స్వదేశీ విలీనంలో పటేల్ పాత్ర గురించి తెలియజేసారు. కళాశాల అధ్యాపకులు, ఇతర అధ్యాపకులు ప్రసంగించారు. విద్యార్థులకు నిర్వహించి పోటీల విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు.

శ్రీరాములను సత్కరించిన క్రీడాకారులు

విశాలాంధ్ర- శృంగవరపుకోట రూరల్ : రాష్ట్రస్థాయి ఎస్‌జిఎఫ్ బ్యాడ్మింటన్ పోటీలకు అబ్జర్వర్ గా వ్యవహరించిన విజయనగరం జిల్లా , ఎస్ కోట మండలం, ధర్మవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ పొట్నూరు శ్రీరాములను ఈనెల 29 వతేది మంగళవారం డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వ్యాయామ ఉపాధ్యాయులు, ఎస్ జి ఎఫ్ కార్యదర్శి ఏ వి శ్రీనివాస్ మల్కిపురం శ్రీ రామ బ్యాడ్మింటన్ ఇండోర్ స్టేడియంలో డాక్టర్ పొట్నూరు శ్రీరాములను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో రిఫరీ పాయసం శ్రీనివాసరావు ఇతర అంపైర్స్, క్రీడాకారులు, వివిధ జిల్లాల నుండి వచ్చిన కోచ్ లు ,మేనేజర్లు పాల్గొన్నారు.

నవంబర్ 2 నుండి మాలాదారులకు అన్న ప్రసాద వితరణ ప్రారంభం

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : నవంబర్ 2 శనివారం కార్తీక మాసం ప్రారంభం సందర్భంగా అయ్యప్ప స్వామి మాలాదారులకు అన్న ప్రసాద వితరణ ప్రారంభిస్తున్నట్లు ప్రముఖ వ్యాపార వేత్త కంది మురళినాయుడు తెలిపారు. బుధవారం శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి దేవాలయం వద్ద జరిగిన విలేఖరుల సమావేశంలో మురళీ నాయుడు మాట్లాడుతూ 12 సంవత్సరాలుగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని, సుదూరప్రాంతాల నుండి పట్టణానికి వచ్చే మాలాదారులు మధ్యాహ్నం భోజనం కోసం ఇబ్బందులు పడకూడదని , మధ్యాహ్నం 12 గంటల నుండి అన్న ప్రసాదం అందించే ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కార్యదర్శి పెంటపాటి కామరాజు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి మాలాదారులతో పాటు శివ, సుబ్రహ్మణ్య, భవానీ మాలాదారులు కూడా పాల్గొనవచ్చునని చెప్పారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు నాదం,సునీల్, కాంతారావు పాల్గొన్నారు.

సివిల్ రైట్స్ డే భాగంగా రంగప్పవలస గ్రామాన్ని సందర్శించిన తాసిల్దార్ హేమంత్ కుమార్

విశాలాంధ్ర-తెర్లాం: మండలంలో బుధవారం రంగప్ప వలస గ్రామంలో ఉన్న ఎస్సీ ఎస్టీ ఉన్న కాలనీని తాసిల్దార్ జి హేమంత్ కుమార్ సందర్శించారు. ముందుగా ఎస్సీ వీధులను పరిశీలించి కాలనీలో ఉన్న ఖాళీ స్థలాలను పరిశీలించారు. తాగునీటి ట్యాంకు పనిచేస్తున్నది లేనిది పరిశీలించారు. అనంతరం గ్రామస్తులు ఇచ్చిన ఫిర్యాదులను స్వీకరిం చారు. త్రాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, ఓ కొళాయి లేదు, ఓ బోరు లేదు దానివలన తీవ్ర ఇబ్బంది పడుతున్నామని, అలాగే కాలనీకి మీదనున్న చెరువు నుండి నీరు కాలువల ద్వారా వచ్చి ఇళ్లల్లో చేరిపోతుందని పరిష్కరించాలని గ్రామస్తులు కోరారు. ఈయనతో ఎమ్మార్ఐ ఎమ్మెస్ కే నాయుడు, వీఆర్వో ఎస్ నరసింహ నాయుడు, సర్వేయర్, పాల్గొన్నారు. సమస్యలను కలెక్టర్ దృష్టికి వ్రాతపూర్వకంగా తీసుకువెళ్లి పరిష్కరించుటకు కృషి చేస్తానని ఆయన తెలిపారు.

19 మద్యం సీసాలతో వ్యక్తి అరెస్టు



విశాలాంధ్ర-బొబ్బిలి: అక్రమంగా మద్యం అమ్ముతున్నట్లు రాబడిన సమాచారం మేరకు పట్టణ సీఐ. కే. సతీష్ కుమార్ ఆదేశాల మేరకు ఏ ఎస్సై టి.సన్యాసి రావు సిబ్బందితో పట్టణం చర్చ సెంటర్ వద్ద బొబ్బిలి మండలం, జగన్నాథపురం గ్రామానికి చెందిన వారణాసి నాగరాజు వ్యక్తి సుమారు 2 వేల 444 రూపాయల విలువ గల 19 మద్యం బాటిల్లతో పట్టుబడినాడు.. అనంతరం సదరు మద్యం బాటిల్లను సీజ్ చేసి, సదరు వ్యక్తిపై కేసు నమోదు చేసి రిమాండ్ కి తరలించినట్లు తెలిపారు. బెల్ట్ షాపులు లో అక్రమ మద్యం అమ్మేవారి పై కఠిన చర్యలు తప్పవని పట్టణ సీఐ సతీష్ కుమార్ హెచ్చరించారు.

చిననేరెళ్ల వలసకు చెందిన వ్యక్తి అదృశ్యం

విశాలాంధ్ర-రామభద్రపురం : మండల పరిధిలోని జన్ని వలస మధుర పంచాయతీ అయినా చిన నేరెళ్ల వలస గ్రామానికి చెందిన పసుపులేటి మధు 39 సం గత మూడు రోజుల నుండి కనబడడం లేదని స్థానిక ఎస్సై వెలమల ప్రసాదు తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మధు 6. ఆరడుగుల ఎత్తు చామనసాయి రంగు, ఉంటాడన్నారు. ఈయన ఆచూకీ తెలిసినవారు విజయనగరం రామభద్ర పురం మండల పోలీస్‌స్టేషన్ కు సమాచారం ఇస్తారని అన్నారు. మధు భార్య సీత ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్సై తెలిపారు.

కిడ్నాప్ కేసును చేదించిన పోలీసులు..

పోలీసుల అదుపులో నలుగురు వ్యక్తులు.
ఎస్పీ సమక్షంలో మీడియా ముందుకు ప్రవేశం.
ఎస్.కోట పోలీస్ స్టేషన్ సిబ్బందిని అభినందించిన ఎస్పీ

విశాలాంధ్ర-శృంగవరపుకోట టౌన్: మండలంలో కిడ్నాప్ కలకలం చోటు చేసుకుంది. కేసు విషయంలో నలుగురు నిందితులను పోలీసులు చాకచౌక్యంగా పట్టుకుని ఎస్పీ వకుల్ జిందాల్ సమక్షంలో బుధవారం మీడియా ముందు ప్రవేశపెట్టారు.ఈ సందర్భముగా ఎస్పి వకుల్ జిందాల్ మాట్లాడుతూ గత సోమవారం ఉదయం 5:30 గంటల సమయంలో ఎస్ కోట మండలం, కొట్టాం గ్రామంలో దంతులూరి వెంకట సూర్యనారాయణ రాజు అనే వ్యక్తిని ఇద్దరు వ్యక్తులు ఒక కారులో అతని ఇంటికి వచ్చి పోలీసులు అని ఎంక్వయిరీ నిమిత్తం అని చెప్పి అతనిని కారులో తీసుకు వెళ్లినట్లు అప్పటినుంచి ఆ వ్యక్తులు బాధితుని యొక్క కుటుంబ సభ్యులకు ఫోన్ చేసి మూడు లక్షల రూపాయలను డబ్బులు ఇవ్వమని డిమాండ్ చేసినట్లు డబ్బులు ఇవ్వకపోతే బాధితుడిని చంపేస్తామని బెదిరించినట్లు తేదీ 29.10.2024న ఉదయం 8.00 గంటలకు బాధితుని యొక్క అల్లుడు అయినటువంటి కాకర్లపూడి శివప్రసాద్ ఎస్.కోట పోలీస్ స్టేషన్కు వచ్చి జరిగిన విషయంపై రిపోర్ట్ ఇవ్వగా ఎస్సై ఎస్. భాస్కర రావు కేసు నమోదు చేస్తారని తెలిపారు. ఇలా ఉండగా బుధవారం ఉదయం ఐదు గంటలకు ఎస్ కోట పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎస్ భాస్కరరావు మాట్లాడుతూ వారి సిబ్బందితో కలిసి ఎస్ కోట మండలం కొట్టం గ్రామానికి చెందిన దంతులూరి వెంకట సూర్యనారాయణ రాజు అను వ్యక్తిని విశాఖపట్నం మధురవాడ కొమ్మాది ప్రాంతానికి చెందిన. అయిదుగురు కిడ్నాపర్ల నుండి రక్షించారని, ఈ అయిదుగురు వ్యక్తులలో విశాఖపట్నం జిల్లాలోని మధురవాడకు చెందిన %ూా%1 అయిన కసిరెడ్డి రాజు అనే వ్యక్తికి ఈ కేసులో బాధితుడు అయిన దంతులూరి వెంకట సూర్యనారాయణ రాజు సుమారు 20 సంవత్సరంల నుండి పరిచయం కలదని వీరు ఇరువురుకి దొంగ నోట్ల కేసులతో పాటు పలు నెరలో సంబందాలు ఉన్నాయి అని అన్నారు సూర్యనారాయణ రాజు ఆస్తిపరుడిని తెలిసి %ూా%-1 కి ఉన్న ఆర్థిక అవసరాల కారణంతో అతని ఇద్దరు కుమారులు అయిన ప్రవీణ్ కుమార్, సాయి మరియు వారి స్నేహితులు డిల్లి వెంకటేశ్, గబ్బు కిశోర్ కలిసి కిడ్నాప్ ప్రణాళిక వేసుకొని కొట్టాం గ్రామంలో నుండి తేదీ 28 10 2024న ఉదయం సుమారు 5:30 గంటల ప్రాంతంలో పోలీసులమని చెప్పి వారి ఇంటికి వెళ్లి ఎంక్వయిరీ నిమిత్తం బాధితుడిని వారి యొక్క కారులో ఎక్కించుకొని పద్మనాభం చుట్టుప్రక్కల ప్రాంతాలలో తిరుగుతూ బాధితుని కుటుంబ బంధువులకు మూడు లక్షల రూపాయలను ఇవ్వమని డిమాండ్ చేసి ఇవ్వకపోయినట్లయితే బాధితుడిని చంపుతామని బెదిరించి డబ్బులు కోసం ఎస్.కోట వైపుగా రెండు కారు లలో వస్తుండగా బుధవారం ఉదయం ఉసిరి జంక్షన్ వద్ద ఎస్సై భాస్కరరావు వాహనాలు తనకి నిర్వహించుచుండగా అక్కడ ఆ రెండు కారులలో వస్తున్న వ్యక్తులు పోలీసు వారిని చూచి పారిపోవుటకు ప్రయత్నించగా ఎస్సై వారి సిబ్బందితో కలిసి వారిని ఆపి పట్టుకుని అదుపులోకి తీసుకొని అరెస్టు చేసినారని. %ూా%-5 కోసం గాలింపు చర్యలు చేపడుతున్నామని. అదుపులోకి తీసుకున్న వ్యక్తుల వివరములు సేకరించి వారి కిడ్నప్ కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్టు తెలిపారు. ఈసందర్భంగా ఎస్పీ ఎస్. కోట పోలీస్ సిబ్బందిని అభినదించారు. కార్యక్రమంలో డిఎస్పి శ్రీనివాసరావు, సీఐ నారాయణమూర్తి ఎస్సైలు మరియు పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు సర్పంచ్ లు ఆధ్వర్యంలో జరగాలి

మండల సర్పంచులు ఏకగ్రీవం తీర్మానం

విశాలాంధ్ర -వెంకటపుండి దాం: మండలంలో ప్రస్తుతం జరుగుతున్న మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పనులు సర్పంచ్ లు తీర్మానాలు మేరకే జరగాలని సర్పంచ్ లు కోరారు.ఈ మేరకు బుధవారం నాడు ఏఓ మూర్తికి స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సర్పంచ్ లు, ఎంపిటిసి లు తో కలిసి సంభందిత పనులుకు సంబందించిన వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా విలేకర్లుతో సర్పంచ్ లు మాట్లాడుతూ నిబంధనులుకు విరుద్ధంగా పనులను పంచాయతీలో నిర్వహిస్తే సహించేది లేదని అన్నారు. అభివృద్ధికి తన పార్టీ కట్టుబడి ఉందన్నారు. ప్రజలు చేత ఎన్నుకోబడిన సర్పంచ్ లుకు గౌరవం లేకుండా వేరే వ్యక్తులు గ్రామాల్లో పనులు చేయటం ఎంతవరకు సమంజసం అని అన్నారు. గ్రామాలు అభివృద్ధి చెందాలి అంటే సర్పంచ్ లుతో మమేకం అయ్యి వెళ్లాలని సర్పంచ్ లు హితవు పలికారు. అధికారులు మాత్రం నిబంధనులుకు లోబడి పని చేయాలని కోరారు. అధికారులు నిబంధనులుకు వ్యతిరేకంగా పనులు నిర్వహిస్తే తగు మూల్యం చెల్లించుకోక తప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైసీపీ నాయకులు తాడ్డి వేణుగోపాలరావు, కోట్ల వెంకటరావు, ఎస్ రమణ రాజు, కె శివరామ కృష్ణ ప్రసాద్,

రమణ సేవలు అమూల్యం

జిల్లా గ్రంథాలయ సేవా సంఘం అధ్యక్షులు రాజు

విశాలాంధ్ర-విజయనగరం రూరల్: జిల్లా గ్రంథాలయ సేవా సంఘం సహాయ కార్యదర్శి రెడ్డి రమణ సేవలు అమూల్యమని సంఘం అధ్యక్షులు నాలుగెస్సులరాజు కొనియాడారు. బుధవారం సంఘ కార్యాలయంలో రెడ్డి రమణ సంతాపసభ నిర్వహించారు. ముందుగా రమణ చిత్రపటానికి సంఘ సభ్యులతో కలిసి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సామాన్య కుటుంబంలో జన్మించి చిరుద్యోగం చేసుకుంటూ మిగిలిన సమయమంతా సామాజిక సేవా కార్యక్రమాలకే వెచ్చించడం గొప్ప విషయమని అన్నారు. తన వాహనాన్ని మొబైల్ లైబ్రరీగా మార్చి ఊరూరా తిరుగుతూ గ్రంథాలయల పట్ల యువత, విద్యార్థులను చైతన్యం చేసారని, వీటితో బాటు రక్తదానం, అన్నదానం, పర్యావరణ పరిరక్షణ లాంటి అనేక సామాజిక కార్యక్రమాలను చేపట్టి తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారని అన్నారు. జాతీయ యువజన అవార్డు సాధించడం ద్వారా చీపురుపల్లి కి కూడా ప్రత్యేక గుర్తింపు తీసికువచ్చారన్నారు. వున్నన్నాళ్ళు సమాజం కోసం బ్రతికిన రమణ చనిపోయిన తర్వాత కూడా తన కార్నియా ను దానం చేసి ఆదర్శంగా నిలిచారని, రమణ ఆత్మకు శాంతి కలగాలని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని అన్నారు. ప్రతీయేటా గ్రంథాలయ వారోత్స వాలలో రమణ పేరిట ఒకరికి అవార్డు ఇవ్వాలని నిర్ణయిం చినట్లు తెలిపారు. కార్యక్రమంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా అధ్యక్షులు ఎంవిఎన్ వెంకటరావు, సంఘం వ్యవస్థాపకులు రవూఫ్, ఉపాధ్యక్షులు దయానంద్, ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ, గమ్యం స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు వేమలి చైతన్య బాబు, జిల్లా కేంద్ర ఆసుపత్రి రక్తనిధి కౌన్సిలర్ అప్పలనాయుడు, వాకర్స్ క్లబ్ సభ్యులు రామరాజు, శ్రీరామమూర్తి, జనార్దన్, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

కొత్త బగ్గాంలో పొలం పిలుస్తుంది..

విశాలాంధ్ర గజపతినగరం : మండలంలోని కొత్త బగ్గాం గ్రామంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ సంచాలకులు వీటి రామారావు ముఖ్య అతిథిగా విచ్చేసి అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రస్తుత వరి పంటలో గమనించిన తెగుళ్ళ మరియు పురుగుల నివారణ చర్యలు గూర్చి రైతులకు వివరించారు. ప్రస్తుతం వరిలో సుడిదోమ అధికంగా కనిపిస్తుందని దీని నివారణకు ఎసిఫేట్ 1.5 గ్రాములు లీటర్ నీటికి లేదా ఫ్రైమ్ ట్రో జోన్ జీరో పాయింట్ సిక్స్ 0.6 గ్రాములు లీటర్ నీటికి కలిపి ఎకరాకు 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారి చేసుకోవాలని తెలిపారు. అలాగే కాటుక తెగులు నివారణకు ప్రొపికోన షోలే నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని తెలిపారు. వీటితో పాటుగా కాషాయాలు పిచికారి వలన కలిగే ప్రయోజనాలను వివరించారు. ధాన్యం కొనుగోలు విధి విధానాలు గూర్చి వివరించారు రబీలో అపరాలు పంటతో పాటు రాగి పంటను కూడా సాగు చేయడం వల్ల అధిక నికర ఆదాయం పొందవచ్చు అపరాల పంట లో రెండు మూడు సార్లు మల్టీ కె 19: 19: 19 ఇస్పేట్ తయోడికార్డ్ మందులను పిచికారి చేయడం వల్ల అధిక దిగుబడులను సాధించవచ్చు అని తెలియజేశారు అనంతరం ఏడీఏ కే మహారాజన్ మాట్లాడుతూ పంట వరి యాజమాన్య పద్ధతుల గూర్చి వివరించారు వరిలో పొడ తెగుల కాటుక తెగులు వరి నల్లి ఆకు ముడత సుడిదోమ మొదలైన వాటిని నివారణ చర్యలను వివరించారు అనంతరం క్షేత్ర సందర్శన చేసి రైతులకు పురుగు మరియు తెగులు యాజమాన్య పద్ధతులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సిహెచ్ ధనలక్ష్మి మరియు ఏపీ సీ ఎన్ ఎఫ్ స్టాఫ్ మరియు రైతులు పాల్గొన్నారు.

జడ్పీ చైర్మన్ ఆధ్వర్యంలో ఘనంగా మీసాల జన్మదిన వేడుకలు...



విశాలాంధ్ర-చీపురుపల్లి : చీపురుపల్లి మాజీ జడ్పిటిసి మీసాల వరహాల నాయుడు జన్మదిన వేడుకలను జిల్లా పరిషత్ చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఇప్పిలి అనంతం వలిరెడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కేక్ ను చైర్మన్ సారధ్యంలో మీసాల కట్ చేసి వేడుకలు ప్రారంభించారు.. ఈ కార్యక్రమంలో మాజీ డిసిఎంఎస్ చైర్మన్ పులిరాజు, బెల్లాన వంశీ, ఏ మ్ సి చైర్మన్ దన్నాన జనార్దన్ ,ఇప్పిలి గోవింద్, దాలయ్య, గవిడి సురేష్, గవిడి కల్కి,కర్రోతు ప్రసాద్ ఎంపీటీసీ లు, వార్డు మెంబర్ లు పాల్గొని మీసాలకు శుభాకాంక్షలు తెలిపారు.

దీపావళి సామాగ్రి అమ్ముతున్న షాపులను పరిశీలించిన రెవెన్యూ డివిజనల్ అధికారి రామ్మోహన్ రావు

విశాలాంధ్ర-బొబ్బిలి: ప్రభుత్వ అనుమతి పొందిన దీపావళి సామాగ్రి అమ్ముతున్న షాపుల నిర్వాహకులు ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు తీసుకోవాలని రెవెన్యూ డివిజనల్ అధికారి జెవిఎస్ ఎస్ రామ్మోహన్ రావు ఆదేశించారు.బుధవారం తహశీల్దార్ ఎం శ్రీను, మున్సిపల్ కమిషనర్ లాలం రామలక్ష్మి సిబ్బంది పరిశీలన చేశారు.ఈ సందర్భంగా రెవెన్యూ డివిజనల్ అధికారి మాట్లాడుతూ సరైన పరిమాణంలో నీటిని ఏర్పాటు చేసింది లేనిది, ఫస్ట్ ఎయిడ్ బాక్స్ లను ఏర్పాటుచేసింది లేనిది, చిన్నపిల్లలను ఎవరైనా పనిలో ఏర్పాటు చేశారా, పరిసరాలను పాడు చేయకుండా డస్ట్ బిన్లను ఏర్పాటు చేసింది లేనిది, దుకాణాల్లో నో స్మోకింగ్ బోర్డులను ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ..

విద్యుత్ సబ్ స్టేషన్ల అవసరమైన ప్రదేశాలు గుర్తించండి

ఏపీ ఈపీడీసీఎల్ అధికారుల ఆదేశించిన ఎమ్మెల్యే కిమిడి కళా వెంకట్రావు

విశాలాంధ్ర-చీపురుపల్లి: బుధవారం ఏపీ ఈపీడీసీఎల్ పర్యవేక్షక ఇంజనీర్ చీపురుపల్లి శాసనసభ్యుడు కిమిడి కళా వెంకట్రావు ను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేశారు.ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలో ఎక్కడెక్కడ విద్యుత్ సబ్ స్టేషన్లు అవసరం వున్నదో అన్న అంశంపై ఏపీ ఈపీడీసీ ఎల్ అధికారులతో కిమిడి చర్చించారు. గరివిడి ఫేకర్ కాలనీలకు ఎన్నో ఏళ్లగా పరిష్కారం కాకుండా వున్న విద్యుత్ మీటర్లు సమస్య పరిష్కారం అయినందుకు గాను పర్యవేక్షక ఇంజనీరు, సిబ్బందిని శాసనసభ్యులు కిమిడి కళా వెంకట్రావు ప్రశంశించారు. ..

చంద్రబాబు పర్యటన ఏర్పాట్లపై సమీక్ష.

కలెక్టర్, ఎస్పీ, సంబంధిత అదికారులతో భేటీ అయిన ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి

విశాలాంధ్ర-శృంగవరపుకోట టౌన్: ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈనెల 2వ తేదీన నియోజకవర్గంలో పర్యటించనున్న సందర్భంగా చేయవలసిన ఏర్పాట్లపై బుధవారం పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ అంబేద్కర్, ఎస్పీ వకుల్ జిందాల్, ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి సమీక్ష సమావేశం నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి మాట్లాడుతూ. శృంగవరపుకోట పరిసర ప్రాంతాలో హెలిపాడ్ ఏర్పాటుకు స్థల పరిశీలన చేస్తామని అదేవిధంగా గత ప్రభుత్వం హయాంలో రహదారులు అధ్వాన్నంగా తయార య్యాయని కుటమి ప్రభుత్వంలో మొదటి ప్రాధాన్యత రహదారులకే ఇస్తున్నందున చంద్రబాబు నాయుడు రహదారులకు ఏర్పడ్డ గుంతలను పూడ్చే కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని అన్నారు. అదేవిధంగా చంద్రబాబు పర్యటన షెడ్యూలు పూర్తి వివరాలు రావాల్సి ఉందని వచ్చిన వెంటనే ప్రకటిస్తామని ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో ఆం&బి ఎన్.ఇ క్రాంతి మతి ఆర్.డి.ఓ దాట్ల కీర్తి ,తహసిల్దార్ అరుణకుమారి, ఏ.ఎస్.పి, సీఐ ఎస్సైలు ఆబ్కారీ సీఐ ,సి పి.ఒ బాలాజీ, రెవెన్యూ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పోస్టల్ శాఖకు భూమిని అప్పగించిన రెవెన్యూ అధికారులు

విశాలాంధ్ర-భోగాపురం: పోస్టల్ భవనానికి సంబంధించిన 10 సెంట్లు స్థలాన్ని తహసీల్దార్ కార్యాలయం సమీపంలో రెవెన్యూ అధికారులు సర్వే చేసి అప్పచెప్పారు. దీనికి సంబంధించి కలెక్టర్ ఇచ్చిన ఆదేశాలను తహసీల్దార్ సురేష్ కు పోస్టల్ సూపరిండెంట్ అందించారు. మండల సర్వేయర్ ముదికేశ్వరరావు, ఆర్ కంచెరు సర్వేయర్ అధికారుల సమక్షంలో కొలతలు వేసి అప్పగించారు. పోస్టల్ పార్సిల్ హబ్‌తో పాటు భోగాపురం పోస్టల్ కార్యాలయాన్ని నిర్మి స్తామని పోస్టల్ సూపరిండెంట్ తెలిపారు ఇన్స్పెక్టర్ సత్యనారాయణ, భోగాపురం ఎస్పీఎం పి శ్రీనివాసరావు, పోస్టల్ సిబ్బంది పోతల జగన్నాథరావు, శర్మ తదితరులు పాల్గొన్నారు.

దేశ భద్రత, ఐక్యతకు నిస్వార్థంతో కృషి చేసిన వ్యక్తి సర్దార్ వల్లభాయ్ పటేల్

జిల్లా ఎఆర్ అదనపు ఎస్పీ నాగేశ్వరరావు

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో ఉక్కు మనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతిని జాతీయ సమైఖ్యత దినం గా పరిగణించి, జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో "యూనిటీ రన్"ను నిర్వహించారు. ఈకార్యక్రమానికి జిల్లా ఎఆర్ అదనపు ఎస్పీ జి.నాగేశ్వరరావు ముఖ్య అతిధిగా హాజరై, సర్దార్ వల్లభాయ్ పటేల్ విగ్రహానికి పూలమాలలు వేసి, పుష్పాలు సమర్పించి, ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం, యూనిటీ రన్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎఆర్ అదనపు ఎస్పీ జి.నాగేశ్వరరావు మాట్లాడుతూ - భారత దేశ ఉప ప్రధానిగా, ప్రప్రథమ హెూం మంత్రిగా సర్దార్ వల్లభాయ్ పటేల్ దేశానికి నిస్వార్ధంగా, నిజాయితీతో, అంకిత భావంతో సేలందించి, దేశ ఐక్యతకు, సౌభాతృత్వానికి, భద్రతకు కృషి చేసారన్నారు. దేశ ఆర్ధిక వ్యవస్థను పరిపుష్టి చేసేందుకు అనేక సంస్థానాలను ప్రభుత్వంలో విలీనం చేసారన్నారు. ఉక్కుమనిషి సర్దార్ వల్లభాయ్ పటేల్ ప్రప్రథమ హెూంమంత్రిగా భారత రక్షణ రంగాన్ని బలోపేతం చేసిన ఘనత ఆయనకే దక్కిందని, అటువంటి వ్యక్తిని స్ఫూర్తిగా తీసుకొని జాతీయ సమగ్రత, భద్రత, సమైఖ్యతకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని, దేశ రక్షణ, అంతర్గత భద్రత ప్రజలు తమవంతు సహకారాన్ని అందించాలని పిలుపునిచ్చారు. జాతీయ సమైఖ్యతను, అంతర్గత భద్రతను కాంక్షిస్తూ పోలీసుశాఖ ఆధ్వర్యంలో "యూనిటీ రన్"ను పట్టణంలోని జిల్లా పోలీసు కార్యాలయం నుండి మయూరి కూడలి వరకు నిర్వహించారు. ఈ యూనిటీ రన్ లో విజయనగరం డిఎస్పీ ఎం.శ్రీనివాసరావు, ఎఆర్ డిఎస్పీ యూనివర్స్ మరియు ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం, ఈ పరుగులో పాల్గొన్న, పోలీసు అధికారులు, సిబ్బంది మయూరి కూడలి వద్ద మానవ హారంగా ఏర్పడి, దేశ సమైఖ్యత, భద్రత, అంతర్గత రక్షణను కాంక్షిస్తూ, ప్రతిజ్ఞ చేసారు.ఈ జాతీయ సమైఖ్యతా పరుగులో సిఐలు ఎస్.శ్రీనివాస్, టీ. శ్రీనివాసరావు, ఆర్ఐలు ఎన్.గోపాల నాయుడు, ఆర్.రమేష్ కుమార్, శ్రీనివాసరావు, పలువురు ఎస్ఐలు, ఆర్ఎస్ఎస్ఐలు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో క్యాండిల్ ర్యాలీ

జిల్లా అదనపు ఎస్పీ పి.సౌమ్యలత

విశాలాంధ్ర-విజయనగరం టౌన్ : పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా విజయనగరం పట్టణం మూడు లాంతర్లు జంక్షన్ నుండి కోట జంక్షను వరకు జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో "క్యాండిల్ ర్యాలీ"ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు ఎస్పీ పి.సౌమ్యలత ముఖ్య అతిధిగా హాజరై, క్యాండిల్ ర్యాలీని ప్రారంభించారు. పట్టణంలోని మూడు లాంతర్లు జంక్షను నుండి కోట జంక్షను వరకు నిర్వహించిన ర్యాలీలో పోలీసు అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు పాల్గొని, పోలీసు అమరవీరుల చిత్ర పటాలకు పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి, పోలీసు అమరవీరుల సంస్కరణ వారోత్సవాలకు ముగింపు పలికారు.ఈ సందర్భంగా జిల్లా అదనపు ఎస్పీ పి.సౌమ్యలత మాట్లాడుతూ - పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా జిల్లా వ్యాప్తంగా ఓపెన్ హౌస్, ర్యాలీలు, వ్యాస రచన, వక్తృత్వ పోటీలను, రక్తదాన శిబిరాలు, మెడికల్ క్యాంప్లు నిర్వహించామన్నారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా విధులు నిర్వహిస్తూ అనేక మంది పోలీసులు తమ ప్రాణాలను సైతం కోల్పోయారన్నారు. ఉమ్మడి జిల్లాలో ఐదుగురు పోలీసు అధికారులు అంతర్గత భద్రతను పరిరక్షిస్తూ అమరులయ్యారని, వారు భౌతికంగా నేడు మన మధ్య లేకున్నా, ప్రజల గుండెల్లో జీవించే ఉన్నారన్నారు. పోలీసు అమరవీరుల సంస్మరణ కార్యక్రమాల్లో భాగంగా జిల్లా పోలీసుశాఖ ఆధ్వర్యంలో పోలీసు అధికారులు/సిబ్బంది, పోలీసు పిల్లలు, స్కూలు/కళాశాల విద్యార్థులకు మూడు కేటగిరీలుగా విభజించి, వ్యాస రచన, వక్తృత్వ పోటీలను వేరు వేరుగా నిర్వహించి, విజేతలుగా నిలిచిన వారికి జిల్లా అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, ఎఆర్ అదనపు ఎస్పీ జి.నాగేశ్వరరావు లు ప్రోత్సాహక నగదు బహుమతులను, ప్రశంసా పత్రాలను అందజేసారు. వక్తృత్వ పోటీల్లో పోలీసు విభాగంలో విజయనగరం ట్రాఫిక్ కానిస్టేబుల్ కె.బ్రమేష్ , నెల్లిమర్ల హెడ్ కానిస్టేబుల్ పి.దామోదరరావు , తెర్లాం హెడ్ కానిస్టేబులు జి.జనార్ధన్ మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. అదే విధంగా కళాశాలలు/స్కూల్స్ విభాగంలో పోలీసు సంక్షేమ పాఠశాలలో చదువుతున్న ఎస్.ఓంకార్, వి.నమ్రశ్రీ, ఎస్.వైష్ణవి మొదటి మూడు స్థానాలు సాధించారు. పోలీసు చిల్డ్రన్స్ విభాగంలో కె.రోహిత్ శ్రీనివాస్, టి.పూర్ణచంద్రిక, జె.అశోక్ కుమార్ విజేతలుగా నిలిచారు. వ్యాస రచన పోటీల్లో పోలీసు ఉద్యోగుల విభాగంలో తెర్లాం హెడ్ కానిస్టేబులు జి.జనార్ధన్, నెల్లిమర్ల హెడ్ కానిస్టేబుల్ పి.దామోదరరావు , విజయనగరం ట్రాఫిక్ కానిస్టేబుల్ కె.బ్రమేష్ మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. స్కూల్స్/కళాశాలల విభాగంలో దాసన్నపేట గర్ల్స్ హైస్కూల్ విద్యార్థిని బి. పావని , పూసపాటిరేగ ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని ఎం.కౌశిక, సంతకవిటి ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని డి.సునీత విజేతలుగా నిలిచారు. పోలీసు చిల్డ్రన్స్ విభాగంలో టి.పూర్ణచంద్రిక, పి.నిహారిక, కె.సూర్య సృజన్ విజేతలుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో విజయనగరం ఎఆర్ డిఎస్పీ యూనివర్స్, సిఐలు ఎస్.శ్రీనివాస్, టీ.శ్రీనివాసరావు, సూరి నాయుడు, ఈ.నర్సింహ మూర్తి, ఆర్ఐలు ఎన్.గోపాల నాయుడు, ఆర్.రమేష్ కుమార్, శ్రీనివాసరావు, పలువురు ఎస్ఐలు, ఆర్ఎస్ఎస్ఐలు, ఇతర పోలీసు అధికారులు, సిబ్బంది, ప్రజలు మరియు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.